# ఒరు బుక్కింగ్ క్లార్కు పామిస్ట్రీ (లేక) రయితు సమస్య

-కవికొండల వేంకటరావు



స్టేషను ప్లాట్‌ఫారమ్ మీదికి రైలొచ్చింది. రైలు వచ్చిందీ అంటే అది ప్రయాణికుల్లో కొత్త జీవం పోసిందన్నమాటే. కూర్చున్న వాళ్ళు లేస్తారు. లేచినవాళ్ళు నడుస్తారు. నడుస్తూన్న వాళ్ళు పరుగెడుతారు. నిజంగా ప్లాట్‌ఫారం అంతా ఒక్కసారిగా సచేతనమైపోతుంది.

ఆ వచ్చింది కాకినాడ కేసి వెడుతూ వున్న బండి. అది చూచుకోడు ఓ చదువురాని మూర్ఖుడు. గుండె లవిసిపొయ్యేటట్టు పరుగెత్తుకొచ్చి ''నిడదవోలుకు టిక్కెట్టండోయ్! బండి వెళ్ళిపోతుందండోయ్'' అని బుక్కింగు క్రంత దగ్గర కేకవేస్తూ వున్నాడు. ''కాదయ్యా! ఈ బండి వెళ్ళిపోవాలి!'' అంటే వినడు. బుక్కింగు క్లార్కు టిక్కెట్టు ఇవ్వడు. ఈ చదువురాని మూర్ఖుడు ఆ రంధ్రానికడ్డంగా నిల్చున్నాడు. చదువుకున్న ఓ క్రిస్టియన్ యువతి ప్లాట్‌ఫారం మీద నుంచి పరుగెత్తుకుంటూ వచ్చి ''సార్! సార్! దయచేసి మూడు టిక్కెట్లిప్పించండి, కడియం, మేడపాడు, సామర్లకోట'' అని బుక్కింగు బొర్రి దగ్గరకు చొఱబడి, ఆ అడ్డంగా వున్న మనిషిని చూచి ''సార్! సార్! తప్పుకోండి'' అంది. వాడు ఆ పెద్దన్నయ్య తనక్కూడా ఓ టిక్కెట్టు నిడదవోలు కామెను తీసుకోమంటూ వెనక్కు తగ్గేడు. ఆమె ముందుకువెళ్ళి ''సార్! సార్! దయచేసి'' అంటూ చేయి బుక్కింగు బొత్తలోకి దూర్చి చూపు రైలు మీదకెట్టి ''వెళ్ళిపోతూంది బండి, సార్! వెళ్ళిపోతూంది బండి!'' అంది. బుక్కింగు క్లార్కు ఆమె చేయి చూచి ''ఎన్ని టిక్కెట్లు'' అని అడిగే లోగా స్టేషనులో గంటకొట్టేడు. గార్డు ఈల వేసేడు. బండి అంతా ఇంజన్ లాగుడు దేకుడు ధ్వనులు గావిస్తూ వుంది.

రైతు పక్ష నాయకుడొక డాపోళంగా రయితు నివతలకు లాగి ''వాళ్ళూ వాళ్ళూ అంతా వొక్కటే - అంటే స్టేషను మాష్టరూ, టిక్కట్టు కలక్టరూ, బుక్కింగు క్లార్కూ అందరూ ఏకమే! నీ మాట వినేవాళ్ళెవరు వెర్రి మెకమా! నీకేమైనా అన్యాయం జరిగిందని తోస్తే వ్రాత మూలకంగా రాసి బోర్డు ఆఫ్ డైరక్టర్సుకు ఓ పిటీషను పెట్టుకో, నేనున్నా నాలుగు రోజుల్లో ఇంగ్లాండు పోతూ వున్నాను. అప్పుడీ కొశ్చన్ అక్కడ ఏజిటేట్టు చేసి నీ గ్రీవెన్సు రిడ్రెస్సు అయ్యేటట్టు చూస్తాను'' అన్నాడు.

''ఈ రైలు పట్టాలు ఇంగ్లాండు దాకా పొయ్యాయి. వీటి తస్సాదియ్యా'' అని పెద్ద నవ్వు నవ్వాడు రయితు. ప్లాట్‌ఫారం మీద బండికి సైట్ బెల్ వాయించాడు కూలీ. బుక్కింగు క్లార్కు టిక్కుటిక్కు చప్పుడు టిక్కెట్ల కోసం రండోయి అన్నట్లు తనకాడ చేసేడు. ఎవరిమట్టుకు వాళ్ళు టిక్కట్లుచ్చుకున్న వాళ్ళు బండీ రావడంతోనే ఎక్కిపోయారు.

యువతి గుడ్లనీరు తిరిగిపోయినంత యిదికి వచ్చేసేసి గేటుమ్మట ప్లాట్‌ఫారం మీదికి పోబోతూ వుంటే టిక్కట్ కలక్టరు ''టిక్కట్'' అన్నాడు. ''ఉండండి సార్ టిక్కట్లు దొరకలేదు. బండి వెళ్ళిపోతోంది'' అంటూ దిక్కులేనట్లు ఆ ప్లాట్‌ఫారం మీద నాలుగు వెంపులా నిరాశ చూపులు చూసేస్తూవుంది.

''గార్డుతో చెప్పి ఎక్కు'' అన్నాడు టిక్కెట్ కలెక్టర్. బండి సగం ప్లాట్‌ఫారం దాటిపోయింది. గార్డు బండి ఆ దాటిపోయిన సగంలోనే వుండిపోవటం చేత గార్డు దొరికేటట్టు లేడు. ఇంతకూ బండిలో టిక్కెట్టు లేకుండా మరి ఇద్దరప్పుడే ఎక్కిపోయినారు. వాళ్ళూ స్త్రీలే, వాళ్ళూ క్రిస్టియన్ యువతులే. వాళ్ళు ఊ తొంగి చూస్తూవున్నారు. ''త్వరగా తీసుకురా!'' అంటూ వున్నారు.

అంతలో ఇదంతా స్టేషను మాష్టరు చూసి ఈలేసి బండిని అమాంతంగా ఆపేశాడు. బండిలో వాళ్ళంతా కదిలిన బండి ఆగిందేమిటా అని తొంగిచూచేరు. ప్లాట్‌ఫారం మీద యువతి బుక్కింగ్ ఆఫీసులోకి వెళ్ళి టిక్కెట్టు కొనుక్కుతెచ్చుకు తిరిగి బండి యెక్కే దాకా బండి నిల్చిపోవడం, అతి విడ్డూరంగా మహా విడ్డూరంగా కనుగొన్నారు. బండిలోకెక్కి యువతి తన వాళ్ళకు టిక్కెట్లు అందిచ్చి ఆసీనయై పకపకా నవ్వుతూ ''సలాములు సలాములు'' అంది స్టేషను మాష్టరుతో.

నిడదవోలుకు టిక్కట్టు అడిగి నిరుత్తరుడైపోయిన చదువురాని మూర్ఖుడు ఆ చర్య అంతా చూస్తూ ''ఆడదానికి టిక్కట్టిచ్చేరు. నాకిచ్చి నోరు కారు'' అని అనేసి వూరుకున్నాడు. వాడెక్కే బండి ఏదో ఆ బండి ఏ వెంపుకు వెడుతుందో, దాని టైమెప్పుడో కూడా వాడికి తెలీదు.

తనకు టిక్కెట్టివ్వక ఆమెకెందుకు ముందు టిక్కెట్టిచ్చారనే ఆ చదువురాని మూర్ఖుని పంతం. వెంటనే కిటికీ దగ్గరకు వెళ్ళి ''ఇవ్వవయ్యా! నాకూను టిక్కట్టు వొకటి నిడదవోలుకు'' అని గట్టిగా అరిచాడు పొలం కేకలా!

''నీవు క్రిస్టియన్‌వా'' అన్నాడు బుక్కింగు క్లార్కు. ''ఆ'' అన్నాడు మొండిగా ఆ పల్లెటూరి మనిషి. ''నీవు ఆడదానివా!'' అన్నాడు. ''ఆ'' అన్నాడు. ''నీవు యువతివా!'' ''ఆ''. ''అయితే పోయి స్టేషను మాష్టరుతో చెప్పుకో ఆయనిస్తాడు టిక్కెట్టు'' అన్నాడు బుక్కింగు క్లార్కు.

నిజమే అనుకొని మన రయితు గేటుదాటి ప్లాట్‌ఫారం మీదకు పోబోయేడు. అక్కడ టిక్కట్టు కలక్టరడ్డు తగిలి అడిగాడు టిక్కట్. ''ఏమయ్యా! టిక్కెట్టు లేకుండా ఇందాకా ఆ బుల్లిని పోనిచ్చావు. నన్నెందుకు పోనియ్యవు'' అని వెర్రిగా ముదలకించాడు రయితు. ''నీవు క్రిస్టియన్‌వా'' అన్నాడు టిక్కెట్టు కలక్టరు. ''ఆ'' అన్నాడు. ''నీవు ఆడదానివా'' ''ఆ'' ''నీవు యువతివా'' ''ఆ''. ''స్టుపిడ్ అంతంత మీసాలు మొహాన్నెట్టుకొని, నిలువెత్తు ములకాల కర్ర చేత పట్టుకొని, ముతక దుప్పటి మొలక్కట్టుకొని, గోనీ సంచీ మూటతో కిర్రు



## హంపీ శిథిలాలు

బళ్ళారి రాఘవగారి అభినందన సభకు శ్రీశ్రీ, శివశంకర శాస్త్రి, దేవులపల్లి యిత్యాదులు వెళ్ళారు. రాఘవాచార్యులు గారింట్లోనే వీరందరికి ఆతిథ్యం. అప్పటికి రాఘవగారు వయోవృద్ధులై పోయారు. నాలుగైదు రోజులు వీరంతా సరదాగా వారితో కాలక్షేపం చేశారు. తిరుగు ప్రయాణానికి వీరు సిద్ధం అవుతుంటే ''ఈ దగ్గర్లోనే హంపీ వుంది. అక్కడ శిథిలాలు చూచి పోదురుగాని'' అన్నారు రాఘవ.

వెంటనే శ్రీశ్రీ ''మిమ్మల్ని చూస్తున్నాంగా...'' అన్నారు. రాఘవ గారితో సహా అంతా నవ్వారు.

చెప్పుల్జోడుతో వున్న నిన్ను ఎవ్వడైనా క్రిస్టియన్ యువతివని అనుకోవడానికి అవకాశం వుందంట్రా! పో! అవతల వుండు. అక్కడా కన్నం దగ్గరిస్తారు టిక్కట్లు. ఇచ్చేదాకా కాచుకుండు. అట్టే పిచ్చి కేకలు వెయ్యకు'' అన్నాడు గవర్నరుగారిలా ఆ టిక్కట్టు కల్టక్టరు.

అప్పటికప్పుడే నిడదవోలు కేసి పొయ్యే జనం పూటుకుంటూ వున్నారు స్టేషను షెడ్డులో. ఆ గలభా చూసి వాళ్ళంతా యీ కాపుచుట్టూ గుమిగూడేరు. ఏమిటి తగాయిదా అని అడిగారు. ''ఏమి లేదు, మీ కెందుకు నాగొడవ. మీరేం ఆర్చేవారా తీర్చేవారా! పార్వతీ పరమేశ్వరులా! వినాయకబ్బుమ్మలా నే తిన్నగా స్టేషన్ మాస్టరు గారికే సెప్పే సెయ్యాల'' అని రణగొణ ధ్వని చేశాడు రయితు. లాభం లేకపోయింది.

రైతు ఇక, తన నాయకుడు చెప్పిన మాటల మీద కామోసు అనుకొని, నాయకుణ్ణే అర్జీ రాసి పంపేసెయ్యమని తన వ్రేలిముద్ర కాగితం ఒకటి నాయకుడికిచ్చి వేసి తన వూరు వెళ్ళిపోయినాడు. రయితుల వ్రేలిముద్రలు వేసిన తెల్ల కాగితాలంటే బ్లాంకు చెక్కుల్లా చెలామణి అయిపోతాయి.

Preference to ruling race
Even at the Booking case
Ryots are not at all great
Even at the Ticket gate
To illiterates grave injustice
Even in trains did not cease!

అని పెద్దక్షరాలతో ఎక్కడ చూచినా ''దొంగలున్నారు జాగ్రత్త'' అన్న మాదిరిగా ''తిరుపతి దివ్యక్షేత్ర సుక్షేత్రం తగ్గింపు రేట్లు'' అన్న మోస్తరుగా బాహాట ప్రచార ప్రదేశాల్లో సుద్ద ముక్కలతోనూ మసి బొగ్గులతోనూ కనబడిపోయినాయి. వెంటనే ప్రతీ రైల్లోనూ ప్రతీ స్టేషన్ గోడమీదను ఎగాదిగా చూచి ఇంగ్లీషు రాని వాళ్ళు పర్పర్టుగా తెలిసికొంటున్నారు. ఆ రాసిన ముక్కల్లోని అర్థము, రైతు కెక్కడా ఆఖరుకు రైళ్లలో కూడా గౌరవం లేదని. ఇంకా చిత్రం ఏమిటంటే లెజిస్లేటివ్ కౌన్సిల్లో ప్రశ్నలడగబడ్డాయి. ''ఎవరు ఆ ముగ్గురు యువతులు ఎవరు ఈ రయితు వాళ్ళెంతవరకూ చదువుకున్నారు వీడెంత వరకు ఆస్తిపరుడు ఆ బుక్కింగు క్లార్కు పేరేమిటి వాని మీద ఏమైనా హోం మెంబరు గారు చర్య తీసుకున్నారా'' అని. సమాధానాలు కూడా వెంట వెంటనే వచ్చేసాయి. ''ముగ్గురూ యువతులు కాదు అందులో వొక్క ఆమెయే యువతి'' అనీ ''రయితు వేలిముద్ర రయితు'' అని, మూడవ ప్రశ్నకు నోటీసు కావాలని, నాలుగవ ప్రశ్న ఎరైజ్ కాదనీ.

ఇలాగ్గా లెజిస్లేటివ్ కవున్సిల్లో మన ఈ రయితు సమస్య ఓ ప్రక్కను గాలించబడుతూ వుంటే, డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీలో రైల్వే అథారిటీసు రెండో పక్క చెరిగేస్తూ వున్నారు.

ఎలాగూ అంటే - బోర్డు ఆఫ్ డైరెక్టర్సు నుంచి కాయితం మెడ్రాసొచ్చింది. మెడ్రాసు నుంచి కాయితం గోదారి కొచ్చింది. అక్కడితో ఆగక అప్పటికప్పుడే బుకింగు క్లార్కు ట్రావెలింగ్ టిక్కెట్టు కల్టక్టరుగా ట్రాన్స్‌ఫర్ అయిపోవడం వల్ల బండి బండికీ తిరుగుతూ వుంది. ఎందుకోసం ఆ బుక్కింగు క్లార్కు యొక్క ఎక్స్‌ప్లనేషన్ కోసం - ఈ భారత ఖండంలో రయితు అంటే సామాన్యుడు కాడురో అని ఎక్కడి టిక్కెట్టు కల్టక్టర్సు రయితులకు గడగడలాడ్డమే ఆ పది రోజులూ.

✱✱✱

బుక్కింగు క్లార్కు తన వుద్యోగం వూడిపోయేటట్టుంది అనుకున్నాడు తన బసలో. బస అంటే నీరు నిలిచే గట్టు క్రింది పల్లంలో వో ఇరుకు పిచిగ్గూడు అనుకోండి. ఎక్స్‌ప్లనేషను సరిగ్గా రాయబోతే రాసే కలం కూడా తిరగదు అందులో - ఆ బసలో ఆలోచిస్తూ కూర్చున్నాడు. ఒక అరడజను ఎక్స్‌ప్లనేషన్లు తోచినయి ఆ బుర్రకు.

మొదటిది మహా బోల్డైంది లేండి. ఏమిటంటే అది - ''నేనెవ్వరికి ప్రిఫరెన్సు యివ్వలేదు. దూర్చబడ్డ రెండు చేతులూ క్రంతలోకి వొకే పర్యాయం దూర్చబడ్డాయి. అంటే యువతి చేయీ రయితు చేయీ రెండూ ఒకే మాదిరిగా కనిపించినయి. నేనెవరికి ప్రిఫెరెన్స్ ఇవ్వలేదు'' అని అయితే గియితే కాస్సేపు రిఫ్లెక్టు చేసికొన్నాడు. ఆ సంజాయిషీ సత్య దూరం అని తెలుసుకున్నాడు.

"Her palm was fairer and sweeter" అనుకున్నాడు ''దూర్చబడ్డాయి'' అన్న దాని తరువాత పంక్తి కొట్టేసి యిలా వ్రాశాడు. ''యువతి యొక్క లేత వాటు చామనచాయ నన్నాకర్షించింది'' అని వ్రాశాడు. అలా వ్రాస్తే తన కడుపుమీద తానే కొట్టుకోవడం కాదా అని వొక్కింత వితర్కించేడు. వితర్కించుకొని ''లేత వాటు చామన చాయ'' మీద గీతపెట్టి, కింద హంసపాదు కొట్టి, పైని వ్రాశాడు. ''భాగ్యరేఖలు నన్ను ఆకర్షించినాయి'' అని. వాటిపై నిక కలం నడవలేదు. తోచినంతా వ్రాసి ముక్కుకు సూటిగా తన సంజాయిషీ పంపించాడు. ఎవరు బుక్కింగు క్లార్కు!

పై నుంచి అధికార్లు టెలిగ్రాం తీగ మీదుగా లకోటా ప్రశ్న కొట్టారు. "Are you a palmist" అని. "Yes" అని తిరిగి జవాబు. వెంటనే పై అధికారి నుంచి "Alright! explanation accepted. Made permanent. Given grade" అని ఎక్స్‌ప్రెస్ వైరు!

దాంతో కౌన్సిలర్ల నోళ్ళూ కట్టబడ్డాయి. ఇంగ్లాండు వెళ్ళి వచ్చిన హేమాహేమీల ఎగురూ అణిగింది.

చదువురాని రైతు ''ఏమైంద''ని అడిగితే చదువుకున్న ప్రతీవాడు మగాడిలా చేతిబెత్తం తిప్పుకుంటూ ఒక్కటేమాట. Every man on this wide earth obliges first a fair palm. That's natural, That's natural అని. అది కాస్త తెనిగించి చెప్పండి బాబా అని రయితంటే చెప్పేవాడేడి! ప్రతివాడు చప్పరించేసేవాడే!